


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 5, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# మోడీవన్నీ అబద్ధాలే..

- సామాజిక సమరభేరిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే
- 42 దేశాల్లో పర్యటించినా మణిపూర్ వెళ్లే ధైర్యం లేదు
- ఉగ్రవాదంపై అఖిలపక్షానికి ప్రధాని ఎందుకు రాలేదు?
- పాక్‌పై యుద్ధంలో ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించలేదు
- హైదరాబాద్‌కు కేంద్రం చేసిందేం లేదు
- మోడీ, అమిత్‌షా ఢిల్లీ నుంచి పారిపోయే రోజులు వస్తారు :
- సామాజిక సమరభేరిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే



## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రచారకర్తలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



## జూరాలకు భారీ వరద..14 గేట్లు ఎత్తివేత !

అక్షర విజేత, హైదరాబాద్:

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది.దీంతో శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశిస్తున్న వరద నీటి ప్రవాహం (ఇన్ ఫ్లో) 1,15,000 క్యూసెక్కులకు చేరింది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 14 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు.కాగా, స్పిల్‌వే ద్వారా 95,566 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 29,494 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. భీమా లిఫ్ట్-650, కొయిల సాగర్ లిఫ్ట్ 315, ఎడమ కాల్వ ) - 550, కుడి కాల్వ-290, పారలల్ కెనాల్ (భీమా లిఫ్ట్- ద్వారా 750 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.



### ఐదు రోజుల్లో ముగియనున్న
## టారిఫ్‌లపై ట్రంప్ డెడ్‌లైన్

ఆగస్టు 1 నుంచి ప్రతీకార సుంకాల మోత

అక్షర విజేత, హైదరాబాద్:

ఆగస్టు 1 నుంచి దేశాలు సుంకాలు చెల్లిండం ప్రారంభించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్చరించారు. టారిఫ్‌లపై ట్రంప్ విధించిన డెడ్‌లైన్ మరో ఐదు రోజుల్లో ముగుస్తోంది. ఏప్రిల్ 2న సుంకాలు ప్రకటించగా.. ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో 90 రోజులు తాత్కాలిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## శుభాన్ష శుక్లా అంతరిక్ష యాత్రకు నేటితో వారం

అక్షర విజేత, హైదరాబాద్:

1984లో వింగ్ కమాండర్ రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లిన తర్వాత రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డ్ సృష్టించిన విషయం తెలిసిందే. యాక్సియం-4 మిషన్ భాగంలో ఇండియన్ వ్యోమగామి శుభాన్ష శుక్లా చేపట్టిన అంతరిక్ష యాత్రకు నేటితో వారం రోజులు పూర్తి చేసుకుంది. అమెరికా, పోలాండ్, హంగేరీకి చెందిన ముగ్గురు వ్యోమగాములతో కలిసి శుభాంశు శుక్లా రోదసియాత్ర జూన్ 25న చేపట్టారు. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ కాంప్లెక్స్ 39ఏ నుంచి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ ఈ మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇస్రో, నాసా, ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహించాయి.



## తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు ఈసీ షాక్..




అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది గత ఆరు సంవత్సరాలుగా ఏ ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను రాజకీయ పార్టీల జాబితాల నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మీ పార్టీల పేరును రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలంటూతెలంగాణలోని 13 పొలిటికల్ పార్టీలకు శు క్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులు జారీ చేసింది.

## మణిపూర్‌లో భారీ స్థాయిలో ఆయుధాలు స్వాధీనం



## జూరాలకు భారీ వరద.. 14 గేట్లు ఎత్తివేత !

ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,27,659 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తోంది.జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం317.680 మీటర్ల వద్ద ఉంది. మొత్తం నీటి నిల్వ 7.991 టీఎంసీలుగా ఉండగా, అందులో లైవ్ స్టోరేజ్ 4.284 టీఎంసీలుగా ఉంది.ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను కఠినంగా కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టు దిగువన నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## ఐదు రోజుల్లో ముగియనున్న టారిఫ్‌లపై ట్రంప్ డెడ్‌లైన్

ఈ గడువు జూలై 9తో ముగుస్తోంది.అయితే తాజాగా డెడ్‌లైన్ దగ్గర పడుతుండడంతో ఆయా దేశాలకు అమెరికా లేఖలు పంపిస్తోంది. ఇదే అంశంపై విలేకర్ల సమావేశంలో ప్రస్తావించారు. ఆగస్టు 1 నుంచి వాణిజ్య దేశాలు సుంకాలు చెల్లించాల్సిందేనని.. ఈ మేరకు శుక్రవారం నుంచి లేఖలు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇక రాబోయే కొద్ది రోజుల్లో అయితే అదనపు లేఖలు కూడా వస్తాయని పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వామ దేశాలకు సుంకాల రేట్లను తెలియజేస్తూ లేఖలు ప్రారంభించినట్లు వెల్లడించారు. శుక్రవారం 10-12 దేశాలకు లేఖలు అందుతాయని.. 60-70 శాతం, 10-20 శాతం వరకు సుంకాలు ఉంటాయని పేర్కొన్నారు. జూలై 9లోగా దేశాలు ఒప్పందాలు చేసుకోకపోతే అధిక రేట్లు విధిస్తామంటూ గతంలోనే ట్రంప్ పలుమార్లు హెచ్చరించారు. ఇప్పటి వరకు యూకే, వియత్నాం ఒప్పందాలు చేసుకున్నాయి.మరోవైపు భారతదేశంతో అమెరికా ఒప్పందాన్ని కుదుర్చుకోగలదని ట్రంప్ తెలిపారు. ఇరు దేశాలు సుంకాలు తగ్గిస్తాయని.. దీంతో 1.4 బిలియన్ వినియోగదారులు భారత్ మార్కెట్లో అమెరికన్ కంపెనీలు పోటీ పడటానికి సహాయపడుతుందని చెప్పారు.సోయాబీన్స్, గోధుమలు, మొక్కజొన్న, ఆపిల్స్, ఇథనాల్, పాల ఉత్పత్తులు వంటి అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడం ద్వారా భారతదేశం తన దేశీయ మార్కెట్‌ను గణనీయంగా ప్రారంభించగలదని అమెరికా ఒత్తిడి చేస్తోంది. అయితే వీటిలో చాలా వరకు భారతదేశంలో రాజకీయంగా సున్నితమైనవి. జన్యుపరంగా మార్పు చెందిన పంటలకు సులభమైన మార్కెట్ యాక్సెస్‌ను వాషింగ్టన్ డిమాండ్ చేసింది. అయితే ఆరోగ్యం మరియు నియంత్రణ సమస్యల కారణంగా ఢిల్లీ చాలా కాలంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య ఒప్పందం జరుగుతుందా? లేదా? అన్నది ఇంకా సందిగ్ధంలోనే ఉంది.

## తెలంగాణలో 13 రాజకీయ పార్టీలకు ఈసీ షాక్..

ఈ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఈ 13 పార్టీలకు నోటీసులు ఇవ్వాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు సంబంధింత పార్టీని జాబితా నుంచి తొలగించాలా వద్దా అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించింది. జిల్లా అధికారుల నుంచి వచ్చే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

**నోటీసులు అందుకున్న పార్టీల వివరాలు:**

1.నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (హైదరాబాద్)
2.తెలంగాణ లోక్ సత్తా పార్టీ (హైదరాబాద్)
3.తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం (హైదరాబాద్)
4.యువ పార్టీ (హైదరాబాద్)
5.బహుజన్ సమాజ్ పార్టీ (అంబేద్కర్-పూలే) (మేడ్చల్ మల్కాజిగిరి)
6.తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ (మేడ్చల్ మల్కాజిగిరి)
7.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ(రంగారెడ్డి)
8.జాతీయ మహిళా పార్టీ (రంగారెడ్డి)
9.యువ తెలంగాణ పార్టీ(రంగారెడ్డి)
10.తెలంగాణ ప్రజా సమితి (కిషోర్, రావు, కిషన్) (వరంగల్)
11.తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ (పార్టీ కార్యాలయం ఉన్న జిల్లా హన్మకొండ)
12.ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ (హైదరాబాద్)
13.జాగో పార్టీ (హైదరాబాద్)

## శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్రకు నేటితో వారం

ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. 28 గంటల తర్వాత వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమైంది.యాక్సియం-4 మిషన్ ప్రయోగం.. మొదట మే 29న ప్రయోగించాల్సి ఉండగా సాంకేతిక, వాతావరణ కారణాలతో జూన్ 8కి వాయిదా పడింది. తిరిగి జూన్ 10, జూన్ 11, జూన్ 12కి వాయిదా పడింది. స్పేష్ ఎక్స్ అంతరిక్ష నౌకలో లీక్ కారణంగా ప్రయోగం తిరిగి జూన్ 19కి వాయిదా పడింది. మళ్లీ అనివార్య కారణాల చేత జూన్ 22కి వాయిదా పడగా.. తిరిగి జూన్ 25న యాత్ర ప్రారంభమైంది. శుభాంశు బృందం 14 రోజుల పాటు అక్కడే ఉండి పరిశోధనలు చేస్తారు.

## మణిపూర్‌లో భారీ స్థాయిలో ఆయుధాలు స్వాధీనం

మణిపూర్ లో భారీ మొత్తంలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడానికి రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. 21 రైఫిల్స్, గ్రెనేడ్లు, సిరీస్ రైఫిల్స్‌తో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మణిపూర్ పోలీసులు, అస్సాం రైఫిల్స్, కేంద్ర భద్రతా దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాలు పంచుకున్నాయి. రెండు రోజులుగా కొండ జిల్లాల్లో సోదాలు నిర్వహించి..ఈ భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి.

## కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమర భేరి సభ నిర్వహిస్తామని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి నిర్వహించారు. ఈ సంధ్భరంగా ఆయన మాట్లాడుతూ.. సమరభేరి సభలో గ్రామ స్థాయి అధ్యక్షులకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మరోసారి 90 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకు నిదర్శనం సీఎంగా రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా తన నియమాకం, మంత్రివర్గ విస్తరణలో పలు సామాజిక సమీకరణాలకు అనుగుణంగా పదవులు కేటాయించామని ఆయన వివరించారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రచారకర్తలు

**అక్షర విజేత, హైదరాబాద్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు.వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగబోతున్నాయని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాయని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.తన ప్రసంగంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నేతలను, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్ధలు కొట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని.. కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్ నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహలను పటాపంచలు చేశారన్నారు.

రైతు రాజ్యం ఎవరు తెచ్చారో ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం, చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి ఎవరొచ్చినా సరే.. మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. వారిని వ్యాపారవేత్తలుగా మారుస్తున్నామన్నారు. జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలో కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామన్నారు.

జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి.. అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు.గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్?ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు.

# మోడీవన్నీ అబద్ధాలే..

**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రధాని నరేంద్రమోడీ చెప్పేవన్నీ అబద్ధాలేనని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆయన చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతనే ఉండదని తీవ్రంగా విమర్శించారు. ఉగ్రవాదంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 42 దేశాల్లో పర్యటించిన ఆయనకు స్వదేశంలోని మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించే తీరిక, ధైర్యం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను రోడ్ల పాలు చేసి విదేశీ నాయకులను కౌగిలించుకు ంటున్న మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ వదిలి పారిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమరభేరి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.

ప్రతిపక్ష పార్టీలతో సహా యావత్ దేశం ఒక్కటిగా నిలబడిప్పటికీ ఆపరేషన్ సిందూర్‌ను మధ్యలో ఎందుకు ఆపారని ప్రశ్నించారు. పెహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదాన్ని అంతం చేస్తామంటూ పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించిన సర్కార్ వెనుకడుగు వేసిందన్నారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తానే ఆపానని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించుకుంటే ప్రధాని ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని తప్పుపట్టారు. ప్రధాని మోడీకి బీహార్ ఎన్నికల ప్రచారంపై ఉన్న ఆసక్తి దేశాన్ని కాపాడటంలో లేదని విమర్శించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీది అనీ, ఆమెపై ఎన్ని వత్తిళ్లువచ్చినా లొంగకుండా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం అందించారని గుర్తుచేశారు. దేశభక్తి అంటే ఇందిరాగాంధీ చూపించిన తెగువేనన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, అనంతరం దేశ నిర్మాణం కోసం కాంగ్రెస్, గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని తెలిపారు.నాడు, నేడు ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు దేశం కోసం ఏం త్యాగాలు చేశాయని ప్రశ్నించారు. రాజ్యాంగంలో సోషలిజం, సెక్యులరిజం పదాలు లేకుండా చేస్తామనీ బీజేపీ బీరాలు పలుకుతున్నదనీ, వాటి జోలికొస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. మోడీ సర్కార్ విదేశీ విధానం శత్రువులను పెంచే విధంగా ఉందనీ, ఇప్పటికే చైనా, పాకిస్తాన్‌తో శత్రుత్వం ఉందన్నారు. ప్రస్తుతం నేపాల్ కూడా భారతదేశానికి దూరంగా జరుగుతున్నదని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో హైదరాబాద్‌కు 50కి పైగా ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలను తీసుకొచ్చిందనీ, ఈ నగరానికి బీజేపీ ఏ చేసిందో స్పష్టం చేయాలని అన్నారు. మణిపూర్‌లో ప్రజలకు ధైర్యాన్ని కల్పించేందుకు రాహుల్‌గాంధీ ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తు చేశారు. మోడీ ఎందుకు ఆ రాష్ట్రంలో కాలుపెట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. భారత దేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు అందరం ఒక్కటిగా ముందుకు కదులుదామని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదో యడం అసాధ్యమనీ, బీజేపీ బలపడుతుందే తప్ప కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న పరిస్థితులను హస్తం కార్యకర్తలు తారుమారు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఆత్మ అని అన్నారు. అర్థబలం ఉండి, స్థిరంగా పాతుకుపోయినట్టు కనిపిం చిన గత బీఆర్‌ఎస్ సర్కార్‌ను, కేంద్రంలో అప్పటికే అధికారంలో ఉన్న బీజేపీని కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలి పించారనీ, ఈ విజయంలో కార్యకర్త ల కష్టం ఉందని చెప్పారు. రాష్ట్రంలో పేదలు, రైతు లు, యువత, మహి ళలు అన్ని వర్గాల కోసం అనేక సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తు న్నామని వివరించారు.కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందనీ, దానిలో భాగంగానే గిగ్ వర్కర్ల కోసం చట్టం రూపొందించామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం బాగా పని చేస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలో కులగణన చేయటం ద్వారా దేశంలో అనివార్యంగా కులగణన చేసే పరిస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పోరాడుతుంద న్నారు. పార్టీకి మరింత బలాన్నిచ్చి, సామాజిక న్యాయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## తరలి వెళ్లిన పాపన్నపేట మండల- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**అక్షరవిజేత, పాపన్నపేట**



హైదరాబాద్ నగరం నడిబొడ్డున లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి శుక్రవారం పాపన్నపేట మండలం నుండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నేతలు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు. పాపన్నపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, తదితరుల ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైదరాబాద్ సమావేశానికి పయనమయ్యారు. ఈ సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు పి ప్రభాకర్ రెడ్డి, పి ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు-కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దిశా నిర్దేశం చేస్తారని వారు వివరించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ల నాయకత్వంలో గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాపన్నపేట మండలం పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని వారు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన

**బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన దొడ్లే సంతోషమ్మ ఆకస్మికంగా శుక్రవారం మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు .అంత్యక్రియల కొరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో సిరిపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రి కృష్ణా రెడ్డి మండల పార్టీ నాయకులు చంటి ఆనంతి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు.

శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించారు. రోశయ్య మాజీ ముఖ్య మంత్రి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థ లు) పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో యువజన క్రీడల అధికారి మహమ్మద్ సత్తార్, విద్యా శాఖ అధికారి రేణుకదేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



## జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి



అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమయ్య మాట్లాడుతూ...ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక ఉద్యమాలు పోరాటాలు ఆత్మబలిదానాలు వాళ్లనే వర్గీకరణ సాధ్యమైందని ఆయన తెలిపారు.జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు భూమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశిరం జిల్లా కార్యదర్శి సురేష్ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి సాయిలు రాములు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి





అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం లోనిచెల్పూర్,బస్వరావుపల్లి,ధర్మరావుపేట, సీతారాంపూర్ గ్రామంలో జెండా గద్దె కోసం కేటాయించిన స్థలంలో ముగ్గు పోయడం జరిగింది.జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా ఇంచార్జిలు కొలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ ఎం పి ఎస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ అంబాల చంద్ర మొగిలి మాదిగ. ఎం.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బొల్లి బాబు మాదిగ ఈ కార్యక్రమాన్నిఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.అనంతరం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగింది. ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారనిఅన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లోవెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేనిపోరాటంసాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు దక్కాయి.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు , వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పిమండల నాయకులు. దోగ్గేలా దేవేందర్ దూడపాక చిరంజీవి, అల్లూరి శ్రీనివాస్, ఈర్ల రాజు,పెరుక మనోహర్,అల్లూరి మోగిలి, పోనగంటి మోగిలి , కుక్కముడి కుమార్,బోచ్చు కొమురయ్య, అంబల రాంబాబు,కుక్కముడి సదయ్య, భద్రయ్య గ్రామ నాయకులు బుడిది భద్రయ్య, మాటేవడ ఐలయ్య, మాట్లా సుమన్, కంపెల్లి శంకర్ ,కదారి బాబు, కదారి కిరణ్ ,చిరంజీవి రమంచ భద్రయ్య, ఈర్ల సారయ్య, మంద రవి ,దేవేందర్ సోమిడి నీలు ఈర్ల అంబేద్కర్ పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాల శాలువాతో ఆర్మీ జవాన్



అక్షర విజేత కామరెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో నసుల్లాబాద్ మండలంలో గల బొమ్మన్ దేవుపల్లి గ్రామంలో ఇండియన్ ఆర్మీ జవాన్ మోదుగల బాలరాజు కు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ మనల్ని మన దేశాన్ని కాపాడే ఇండియన్ ఆర్మీ సైనికులు నిజమైన దేశ భక్తులని,ఇండియా పాకిస్తాన్ యుద్ధం అనంతరం స్వంత గ్రామానికి విచ్చేసిన మోదుగల బాలరాజ్ సేవలు మన దేశానికి ఎంతో అవసరమని, ఇండియా బర్డర్ లో ఉండి దేశం కోసం పనిచేస్తున్న సైనికులను గౌరవించుకోవాల్సిన మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగమయ్య, రెడ్డి సత్యనారాయణ,రెడ్డి పర్వయ్య,లక్ష్మణ్,నీరడి దత్తు, సాయగౌడ్,పెంటల మోహన్,శ్రీనివాస్,హనుమండ్లు, నాగరాజు బాలయ్య,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

## యూరియా సరఫరా గురించి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు

ఏర్గట్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వైష్ణవ్



అక్షర విజేత, ఏర్గట్ల :

ఏర్గట్ల మండలానికి వానాకాలం సంబంధించి ఈ నెల 4 నాటికి 567 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని మండల వ్యసాయాధికారి వైష్ణవ్ తెలిపారు. అయితే గురువారం రోజున ఒక్కరోజే 1800 బస్తాల యూరియా రావడం జరిగిందని అందువల్ల శుక్రవారం కూడా సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు. రైతు సోదరులు ఎటువంటి అపోహలకు గురికావద్దని మనకి కావల్సిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నందున రైతులు అవసరానికి తగినంతనే తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. మండలానికి సరిపడా ఎరువుల సరఫరా ప్రతిరోజూ జరుగుతుందని రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆందళోనకు గురికావద్దని సూచించారు. రైతులు ఎలాంటి వదంతులను నమ్మొద్దని అన్నారు. కొన్ని చోట్ల మొక్కజొన్న ఇతర పంటలలో యూరియా ఎరువు మోతాదుకుమించి వాడుతున్నట్లు గమనించడం జరిగిందని, అయితే ఎట్టి పరిస్థితుల్లో నత్రజని ఎరువులు అధికమోతాదులో వాడకూడదని సూచించారు. ఆలా వాడితే వివిధ తెగుళ్లు, చీడపీడలు ఆశించడానికి కారణం అవుతుందని, అందువల్ల రైతులు నత్రజని ఎరువులు సిఫార్సు మేరకే వాడుకోవాలని, పెట్టుబడి ఖర్చులని తగ్గించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని ప్రతి పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా చర్య తీసుకోవాలి



అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని ప్రతి పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేసే బాధ్యత సంబంధిత విద్యాశాఖ అధికారులపై ఉంటుందని బాన్సువాడ ఎంఈఓ నాగేశ్వరరావు చెప్పడం జరిగింది.శుక్రవారం బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థలలో తప్పనిసరిగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని విద్యా కు చట్టంలో ఉందని కానీ ఏ పాఠశాల యజమానులు కూడా ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని. ప్రవేట్ పాఠశాల యజమానులు విద్యా పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.కొన్ని ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు లేవని. క్వాలిఫైడ్ లేని టీచర్లతో విద్యాబోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని. పాఠ్యపుస్తకాల పేరుతో విపరీతమైన డబ్బులు వసూలు దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని.కోరుతూ బిజెపి నాయకులు మండల విద్యాధికారిని కోరడం జరిగింది.లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి బిజెపి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు తదితరు పాల్గొన్నారు.

## ఆదిభట్ల మున్సిపాలిటీలో సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం.



అక్షరం విజేత, ఇబ్రహీంపట్నం :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల వనం మహోత్సవం లో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీలో శుక్రవారం శ్రీ నేత్రాలయ హాస్పిటల్ కొత్తపేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు, మందులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 150 మంది కి పైగా మున్సిపల్ సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిపట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ, నేత్రాలయ మార్కెటింగ్ మేనేజర్స్ రాము, సాయి కృష్ణ, ఆప్తమిటిస్ట్ పూజిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

అక్షర విజేత ఖమ్మం రూరల్:



తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

### పలువురు నివాళి

బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, కూసుమంచి మండల నాయకులు మాల్లీడి వెంకన్న, నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు, స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబాబు, వెంపటి ఉపేందర్, గనపారపు శ్రీను, గోనె నాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు, దాట్ల ప్రసాద్, మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మండలం, నాయుడుపేట గ్రామం వెల్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# గ్రామాధ్యక్షుల సమ్మేళనాన్ని మహేశ్వరం కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహభరిత సమర్పణతో ఘనతనిస్తుంది

అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనం ఈ రోజు సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో అత్యంత ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ మహాసభలో భాగంగా, మహేశ్వరం నియోజకవర్గం నుంచి వేలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడం విశేషం.

ఈ తరలింపును మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి,జెండా ఊపి ప్రారంభించగా, ప్రతి మండల స్థాయి నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి కార్యకర్తలను సమ్మేళనానికి చేరేలా చేశారు. ఆయన స్వయంగా ప్రతి మండల నేతలతో సమన్వయం చేసి, కార్యకర్తల జోష్ పెంచుతూ మార్గనిర్దేశనం చేశారు.




ఈ సందర్భంగా కేఎల్‌ఆర్, మీడియాతో మాట్లాడుతూ.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శక్తిని ప్రదర్శించడమే కాకుండా, ప్రజల సమస్యలపై పార్టీ ఉక్కుపాదంగా నిలబడుతుందనే సందేశం రాష్ట్ర వ్యాప్తంగా పంపించే ప్రయత్నం జరుగుతోంది. పల్లె ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి, ప్రజా సంక్షేమ పథకాలు, స్థానిక సంస్థల హక్కులు మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ పోరాట చరిత్రను గుర్తు చేస్తూ, భవిష్యత్తు లక్ష్యాలను ప్రజలకు వివరిస్తున్న ఈ సమ్మేళనం, గ్రామీణ శక్తిని బలోపేతం చేయడంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని నేతలు చెబుతున్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, జలపల్లి, మీర్పేట, బడంగ్‌పేట్, సరూర్‌నగర్, ఆర్కేపురం, తదితర ప్రాంతాల నుండి బస్సులు ఎల్‌బీ స్టేడియం వైపు పయనించాయి. యువత, మహిళలు, పాతతరం నాయకులు సమష్టిగా పాల్గొంటూ పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గం నుండి జరిగిన ఏర్పాట్లు, కేఎల్‌ఆర్,సమర్పణ, నాయకత్వం రాష్ట్ర నేతల ప్రశంసలతో కూడి చర్చనీయాంశంగా మారింది,

# వృద్ధాప్య పింఛన్ల కోసం పలువురు ఎదురుచూపులు



అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో వృద్ధాప్య పింఛన్ల కోసం పలువురికి తిప్పలు తప్పట్లేదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు లబ్ధిదారుల పాలిట శాపంలా మారుతోంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో వృద్ధులు, వితంతు,వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేసే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెలనెలా అందించే పింఛన్లను కేవలం మూడు, నాలుగు రోజులు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు.దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ విషయమై సబ్ కలెక్టర్ కిరణ్మయికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.పింఛన్ పంపిణీ గడువును 10 రోజులకు పొడిగించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో 4,886 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని,నెలలో కేవలం మూడు రోజులు మాత్రమే పంపిణీ చేస్తే.. 50 శాతం మందికి కూడా డబ్బులు అందడంలేదని పేర్కొన్నారు.వినతిపత్రం అందించిన వారిలో మొచి గణేష్, శివ సూరి,మహేష్,గాండ్ల కృష్ణ, సాయిలు,మౌలా,అనిల్,రాము, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**జీతాలు లేక విలవిలలాడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ల కుటుంబాలు**

**మోమిన్ పెట్ మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం ప్రధాన కార్యదర్శి పోచయ్య**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మోమిన్ పెట్ మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. శుక్రవారం మోమిన్ పెట్ మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పోచయ్య మీడియాతో మాట్లాడుతూ, గత నాలుగు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు జీతాలు లేక వారి కుటుంబాలు బ్రతకడానికి కొట్టుమిట్టాడు తున్నారని అన్నారు. వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ల పెండింగ్లో ఉన్న జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఫీల్ అసిస్టెంట్ల బాధలను తీర్చాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలతో పాటు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు సకాలంలో ప్రభుత్వం సకాలంలో డబ్బులు చెల్లించాలని ఆవేదనను వ్యక్తం చేశారు.ఒకవేళ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ ల జీతాలను చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలంగాణ తొలి అమరుడికి ఘన నివాళి

**దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా బీజేపీ నేతల నివాళి**



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు, స్వేచ్ఛా ఉద్యమ సంచేతన చీకటి పాలనకు ఎదురైన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓల్డ్ బోయినిపల్లి తరపున ఘన నివాళులు అర్పించారు. నిజాం నియంతృత్వ పాలన, వెట్టి చాకిరి, ఖాసీం రజ్వీ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ అణగారిన వర్గాల విముక్తికి తన ప్రాణాలనే అర్పించిన దొడ్డి కొమురయ్య గారి త్యాగాలను సభలో గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ అమరజ్యోతి కొమురయ్య జీవిత పోరాటం కొత్త తరం ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్, అరుణ్, రమేష్, హర్జిత్ సింగ్, చిన్న, అలాగే అంజయ్యనగర్ కురుమ సంఘం అధ్యక్షుడు దయ్యాల మల్లేశ్, సంఘ సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయులు అరెస్ట్.

**36 వేల నగదు, 6 సెల్ ఫోన్లు, సీజ్ చేసిన ఎస్ ఓ టి పోలీసులు.**




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం, ఇబ్రహీంపట్నంలో పేకాట స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో సీతారాంపేట సమీపంలో పేకాట స్థావరంపై గురువారం రాత్రి విశ్వాసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించడం జరిగింది. నిందితులు ఏ 1.సామ మోహన్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి 46 సంవత్సరాలు, ఎ2. టేకుల దిలీప్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి 35 సంవత్సరాలు, ఎ3. జెర్రిగల పవన్ కుమార్ తండ్రి అంజయ్య 32 సంవత్సరాలు, ముత్యాల బిక్షపతి తండ్రి యాదయ్య 39 సంవత్సరాలు, ఎ4. టేకుల వంశీ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి 30 సంవత్సరాలు, ఎ5. సామ శ్రీకాంత్ రెడ్డి తండ్రి పోచిరెడ్డి 37 సంవత్సరాలు వీరిని కోర్టు ద్వారా విడుదల చేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ సభకు భారీగా తరలి వెళ్లిన తుమ్మల అనుచర వర్గం



అక్షర విజేత ఖమ్మం::

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈరోజు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగనున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తో గ్రామ,మండల,డివిజన్,పట్టణ, జిల్లా స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు భారీ బహిరగసభలో పాల్గొనేందుకు ఖమ్మం పట్టణంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు రఘునాదపాలెం మండలలోని పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు, నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు తుమ్మల క్యాంప్ కార్యాలయం నుండీ బస్ లలో %ు% కార్లులో తరలివెళ్ళినారు.

# తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నాయి

**ఝ-దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్**



అక్షర విజేత కామేపల్లి::

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, భూస్వామ్య జమీందారు, పెత్తందారు వర్గాల నుండి నాటి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరి నిర్మూలన విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంజిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో జరిగిన దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలంగాణ ను ఎందరో మహానుభావులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మనకు వచ్చిందని, దానిలో ప్రధానంగా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్ఫూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని తెలిపారు. నాటి నైజాం రజాకర్ల తొత్తు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుతప్ప సంఘానికి నాయకత్వం వహించిన దొడ్డి కొమరయ్య గూండాల తుపాకీ తూటాలకు ఎదురు వెళ్లి తెలంగాణ తొలి కేకగా అమరవీరుడుగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా దొడ్డి కొమరయ్య నిలిచిపోయారని,అన్నారు. చిత్తారుసింహాద్రి యాదవ్ మాట్లాడుతు దొడ్డి కొమరయ్య త్యాగానికి గుర్తుగా, వారికి గౌరవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కనకబండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు, చింతల పెద్ద వెంకయ్య, భుక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య, అల్లిక బక్కయ్య అరవ గంగయ్య, మేకల మల్లికార్జునరావు, బి ఎన్ దేవరాజు, మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీణ్ యాదవ్, వీరెల్లి శ్రీనివాస్, ఉమా లక్ష్మీ లక్ష్మణ్, మేకల సాయి, భూక్య హరిదాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**ముఖ్య అతిధిలు గా ఎస్ ఆర్ కె ప్రతాప్ రాజు**

అక్షరవిజేత ,కాత్రేనికోన :



కాత్రేనికోన మండలం గెద్దనపల్లి గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు మట్ట శివకుమార్ ఆధ్వర్యంలో

విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ ప్రతాప్ రాజు పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం బిజెపి కోనసీమ జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు మట్ట సూరిబాబు సెక్రటరీ కొత్తలంక సురేష్ గుబ్బల భైరవ మూర్తి కొవ్వూరు సత్యనారాయణ రాజు కొవ్వూరి వెంకట నరసింహారాజు ఇందుకూరు సూర్యనారాయణ రాజు అల్లూరి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరికి తరలిన రాయికల్ కాంగ్రెస్ శ్రేణులు



అక్షర విజేత రాయికల్:

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ .బి. స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలతో తలపెట్టిన భారీ బహిరంగ సమర భేరికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ శ్రేణులు.బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పార్టీ నిర్మాణంపై దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.గ్రామ,మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలు హైదరాబాద్ తరలి వెళ్తున్న బస్సులను రాయికల్ లో కాంగ్రెసపట్టణఅధ్యక్షులురమేష్,అల్లిపూర్ గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి జెండా ఊపి కార్యకర్తల బస్సులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, అత్తినేని గంగారెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్, వాసం దిలీప్,షాకీర్,రవి,కోడిపెల్లి ఆంజనేయులు,కడకుంట్ల నరేష్,అశోక్,మండ రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్,భూమా గౌడ్,సింగని రమేష్,కొత్తపెల్లి గోపాల్,బత్తిని నాగరాజు,శివ,రాంకీ,సంతోష్, రాజేష్,రాజారెడ్డి,పల్లికొండ రమేష్,కాటి పెల్లి రాంరెడ్డి,కట్ల నర్సయ్య,సుధాకర్,ఏంబారి వెంకటేష్ గౌడ్, రాజశేఖర్,పరాచ శంకర్,ప్రసాద్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం.పి. ఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత నర్సింహులపేట

గొర్రెల మేకల పెంపకం సంఘం మండల శాఖ అధ్యక్షుడు బారి రమేష్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్ నందు తెలంగాణ తొలి అమరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి 79 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భాన్ని ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య నైజాం నవాబు,విస్నూరు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డిల, అరాచకాలు ఆగడాలు నిరంకుశత్వంపై పోరాడి, యావత్ తెలంగాణ ప్రజానీకానికి పోరాట పటిమను నిలిపిన ధృవతారఅని, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి ఆంధ్ర మహాసభలో సభ్యునిగా కొనసాగుతూ, ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో దొడ్డి కొమరయ్య పాల్గొని ముందు వరుసలో వెళుతుండగా దేశ్ ముఖ్ గూండాల యొక్క బంధుకులకు ( తుపాకులకు )బలి అయిన తొలి అమరుడు దొడ్డు కొమురయ్య అని, అలాంటి వీరుడు త్యాగధనుడు, మన గొల్ల కురుమల కులంలో పుట్టడం మన జాతి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం సొసైటీ అధ్యక్షులు రేఖ నర్సయ్య, కాస యాకయ్య, రేఖ ఐలయ్య, కోడి ఐలయ్య, సురబోయిన రామ్మూర్తి, కోడి సోమయ్య, రేఖ గంగయ్య, రేఖ గోపాలు, రేఖ శ్రీను, సూరబోయిన వెంకన్న, భారీ వీరయ్య, పునకుర్తి మల్లయ్య, కోడి లింగన్న, రేఖ చిన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు

నరాల నరేష్ మోహన్ నాయుడు.




అక్షర విజేత ఖమ్మం:-

మున్నూరు కాపుల కుల దైవం ఉభయ తెలుగు రాష్ట్రాల అభిమాన నాయకుడు పేదల ఆశాజ్యోతి కార్మికుల పక్షపాతి బెజవాడ బెబ్బులి అయినటువంటి వంగవీటి మోహన రంగా 78 వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్లో నరాల నరేష్ మోహన్ నాయుడు ఏర్పాటుచేసిన కార్య క్రమంలో కాపు ఆత్మీయ బంధువులు ,రంగా అభిమానులు పాల్గొని కేకు కటింగ్ చేసి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర కార్పొరేటర్లు తోట రామారావు , మాటేటి రామారావు, షాడో న్యూస్ అధినేత అడపాల నాగేందర్, ఎర్ర అప్పారావు, మాటేటి కిరణ్ మాటేటి రాకేష్,సంపటం నర్సింహారావు, జీ వి వి ఎల్ నర్సింహారావు,ఫజల్, దాసరి మధు, శరత్, రాజేష్ , చారి గుండెపూణెని రాజా మరియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున ఖర్గే కు నడికూడా శివ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా.. మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన కార్యకర్తలు




అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం కె ఎల్ ఆర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు నడికుడా శివ ఆధ్వర్యంలో.. కార్యకర్తలు నాయకులు అభిమానులు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నికి మల్లికార్జున కరిగే వచ్చిన సందర్భంగా ప్రతి గ్రామాలలో నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నడుకుడా శివ ఆధ్వర్యంలో.. తరలి వెళ్లడం జరిగింది,

## విద్యార్థులు క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవరచుకోవాలి

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమం**
**ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం**
**మండల పిఆర్ టియు అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు**
**మర్కూక్ ఎస్సై దామోదర్**





అక్షర విజేత గజ్వేల్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ లో శుక్రవారం రోజు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్కుక్ ఎస్సై దామోదర్,మండల నాయకులు,గ్రామస్తులు,ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మర్కుక్ ఎస్సై దామోదర్ మాట్లాడుతూ తను వచ్చిన పది మాసాలుగా మర్కుక్ మండలంలోని అన్ని పాఠశాలలకు వెళ్లానని,ప్రతి గ్రామంలో గ్రామస్తులు,నాయకుల సహకారం ప్రతి పాఠశాలకు ఉన్నదని,ఇటువంటిది ఎక్కడా చూడలేదని,మండలంలోని గ్రామాల నాయకులను కొనియాడారు.అదే విధంగా మర్కుక్ ఉన్నత పాఠశాల కార్పొరేట్ స్థాయిలో అన్ని సదుపాయాలతో చక్కటి వాతావరణంతో విద్యార్థులకు మంచి సదుపాయాలు అందిస్తున్నదని ఉపాధ్యాయులను అభినందిస్తూ,పాఠశాలలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమం ఎంతో గొప్పగా ఉందని,తన వంతుగా రెండు మొక్కలు నాటి తన ఆనందాన్ని తెలియజేశారు.గ్రామాల్లోని విద్యార్థులు యువకులు ఎటువంటి చెడు అలవాట్లకు లోను గాకుండా క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవరచుకుంటే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి,ఇతరులకు మార్గదర్శకంగా,కుటుంబానికి చేదోడుగా ఉంటారని తెలియజేశారు.అనంతరం మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బబ్బూరి మల్లేశం గౌడ్,మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి,సాయిరెడ్డి రాంరెడ్డి,స్థలదాత చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మర్కూక్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని,పాఠశాలకు, విద్యార్థులకు సహాయం చేయడానికి ఎప్పుడైనా ముందుంటామని,తమవంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో ప్రాణవాయువు నిచ్చే చెట్లు కూడా అంతే ముఖ్యమని ఈనాడు వనమహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.పాఠశాల చల్లటి చక్కటి వాతావరణం లో విద్యాభ్యాసానికి అనుగుణంగా ఉందని,తాము చదువుకున్నప్పుడు ఈ విధంగా ఉండేది కాదని,ఇప్పుడు పాఠశాల ప్రాంగణం ప్రకృతి పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉందని ఇటువంటి వనమహోత్సవం కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఎంతో గొప్ప విషయంగా భావిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మండల పిఆర్టియు అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మర్కూక్ ఉన్నత పాఠశాల అన్ని రంగాల్లోనూ జిల్లా స్థాయిలోనే ముందంజలో ఉన్నదని ఆగస్టు 15వ తేదీ లోపు పాఠశాలలో సాంకేతిక విద్య అభివృద్ధి కొరకు 20 కంప్యూటర్లతో కంప్యూటర్ ల్యాబ్ ను పాఠశాల స్ఫూర్తి ప్రదాత లయన్ జి ఆర్ సూర్య రాజు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మౌనిక బాబు మాట్లాడుతూ పాఠశాలలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తమ సహాయం ఉంటుందని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కోరిన విధంగా ఎర్రమట్టిని తీయడానికి తన సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూజాత,నరహరి,ప్రసాద్,వందనా,పద్మా రెడ్డి,రమేష్,నాగేశ్వరరావు, శ్రీనివాసరావు,రమణారావు,గణేష్,సిద్దయ్య,ఫాజియా,కృష్,బుచ్చయ్య,మాధవి,కవితా,మునీర్,శ్రీలత,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేరు



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ లోఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులు అరెస్ట్ అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేరు అని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లు అన్నారు. శుక్రవారం నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు.ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పిండో తక్షణమే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధపాలన కొనసాగిస్తున్నాడు అని ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, యువజన విభాగం అధ్యక్షుడు పొట్ట మధు , ఎస్.కె జామీర్ బాబా తదితరులు ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అక్షర విజేత పటాన్చెరువు

మత సామరస్యానికి, త్యాగనిరతికి మొహర్రం పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు కలిసి నిర్వహించుకునే పండుగ మొహర్రం అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం నుంచి నేటి సమాజం తెలుసుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, షకీల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత మెదక్

బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్దంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ లో వర్షపు నీటి కాలువపై ఉద్రిక్తత

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్లోని కాపువాడ 6వ వార్డులో వర్షపు నీరు నిలిచిపోవడంతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ శుక్రవారం కొత్త కాలువ తవ్వకానికి ప్రయత్నించారు. అయితే, మాజీ కౌన్సిలర్ జైచందర్, కాలనీవాసులు దీనికి వ్యతిరేకంగా అభ్యంతరం తెలిపారు. శాశ్వత పరిష్కారం కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కమిషనర్ అక్కడి నుండి వెళ్లిపోయారు.

## చలో హైదరాబాద్

అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి

కొమురం భీమ్ జిల్లా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు ఆధ్వర్యంలో వాంకిడి నుండి హైదరాబాద్ వెళ్లిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వాంకిడి అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలోఈ రోజు హైదరాబాదులో ఎల్బీ స్టేడియం వేదికగా జరగనున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనం వాంకిడి నుండి బస్సుల లో బయలుదేరుతున్నారు. వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమనీకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



# జీజీహెచ్‌లో నెల రోజులుగా గుండె డాక్టర్ లేడు

## రోగుల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు

అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గుండె సంబంధిత వైద్యుడు లేకపోవడం రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత నెల రోజులుగా గుండెకు సంబంధిత వైద్యుడు లేకపోయినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి భారీగా ప్రతిరోజు వేల సంఖ్యలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తుంటారు. ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా అనేకమందికి గుండె వ్యాధి సమస్య వేధిస్తుంది. ధనికులు ప్రవేట్ ఆస్పత్రికి వెళుతుంటే, నిరుపేదలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రికి నమ్ముకుని ఇక్కడికి వస్తుంటారు. తీరా ఇక్కడికి వచ్చాక గుండెకు సంబంధించిన వైద్యుడు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసుకొని ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇక్కడ పనిచేసిన కార్డియాలజిస్ట్ రవికిరణ్ ను విధుల నుంచి తొలగించారు. రవికిరణ్ బాధ్యతలు స్వీకరించక ముందు నెలల తరబడి కార్డియాలజిస్ట్ పోస్ట్ ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో సూపరిండెంట్గా పనిచేసిన ప్రతిమారాజ్ విన్నపం మేరకు నిజామాబాద్ కు చెందిన సంగారెడ్డి ఏరియా ఆసుపత్రి కార్డియాలజిస్ట్ రవికిరణ్ ను రాష్ట్ర వైద్యాధికారి నిజామాబాద్ కు డిప్యూటేషన్ పై పంపించారు. అంతకముందు పలుమార్లు రవికిరణ్ సైతం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడుకేషన్ అధికారికి నిజామాబాద్ కు వెళతానని అభ్యర్థన పెట్టుకున్నారు. వీటన్నిటిని పరిగణనలోకి తీసుకుని డిఎంఇ రవి కిరణ్ ను నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి డిప్యూటేషన్ పై




పంపించారు. నిరుపేదల రోగులకు గుండెకు సంబందించిన వ్యాధి నియంత్రణకోసం సంబంధిత వైద్యుడు రావడం హర్షించతగ్గ విషయమని భావించారు. దీనికి సంబందించిన పరికరాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ ఆసుపత్రిలో సమకూర్చారు. ముచ్చటగా 45 రోజులకే గుండెకు సంబందించిన వైద్యుడి డిప్యూటేషన్ ను రద్దుచేసి వేరే ప్రాంతానికి బదిలీ చేశారు. ఇటీవల కాలంలో గుండె వ్యాధికి సంబంధించి అనేక మంది యువకులు మృత్యువాత పడుతున్న విషయం తెలిసిందే. పేదలకు మాత్రం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో గుండె సంబంధిత వైద్యం అందని ద్రాక్షగా తయారైంది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డి ఇకనైనా జిల్లా ఆస్పత్రి పై దృష్టి సారించి కార్డియాలజిస్ట్ వైద్యుని నియామకానికి చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే హాజరవుతున్న సందర్భంగా నిజాంబాద్ రూరల్ నియోజవర్గం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి మండలం నుండి సుమారు 2000 మంది సభకు వెళ్ళినారు. సభకు వెళ్ళిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్ స్థాయి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు వెళ్లారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన






అక్షర విజేత పటాన్చెరు(జిన్నారం)

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాలలో మైదానాలను ఏర్పాటు చేస్తూ వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తోందని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో చదువుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, నవనీత్ రెడ్డి, రవీందర్, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## బీసీ సంక్షేమ సంఘం నగర ప్రధాన కార్యదర్శిగా కొట్టూరు చంద్రకాంత్ మేరు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నగర ప్రధాన కార్యదర్శిగా కొట్టూరు చంద్రకాంత్ మేరు ను నియమించినట్టు బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లా మేరు సంఘానికి కోశాధికారిగా సేవలందిస్తూ అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘానికి ఎన్నో రోజులుగా చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. రాబోవు రోజుల్లో బీసీల అందరికీ 42 శాతం రిజర్వేషన్ రావాలంటే గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. యువకుడైన చంద్రకాంత్ నేతృత్వంలో నగర బీసీ సంక్షేమ సంఘం బీసీల హక్కులకై ఇంకా గట్టిగా పోరాడుతదని అన్ని కులాలు ఏకమై ఒకే వేదికైనా బిసి సంక్షేమ సంఘం వేదికగా గట్టిగా పోరాడితే అధికార పీఠాలు కూడా కదులుతాయని బీసీల హక్కులు బీసీలకే చెందుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం గంగ కిషన్ మేరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్,కరిపె రవిందర్, కొయ్యాడ శంకర్ తదితరులు ఉన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నిరంతర ప్రాతినిథ్యం వల్లే కాసింబీ తిరిగి నియామక ఉత్తర్వులు

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు విధి నిర్వహణలో ఉన్న కిందిస్థాయి ఉపాధ్యాయ ఉద్యోగులకు రక్షణ కల్పించవలసిన జిల్లా స్థాయి అధికారులు అకారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం తగదని యాలాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు కాసింబి సస్పెన్షన్ ఎత్తివేసిన సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం మాట్లాడుతూ, జిల్లాలలో పని చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులు అభద్రతాభావంతో పనిచేయవలసిన పరిస్థితి జిల్లాలో ఏర్పడిందని జిల్లాలో విద్య అభివృద్ధి కొరకు బీద, బడుగు ,బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తపనలతో జిల్లాలోని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని అలాగే జిల్లా ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందజేయుటకు నిరంతరం విధి నిర్వహణలో కృషి చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులను సస్పెండ్ చేయడం తగదని,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం నిరంతర ప్రాతినిథ్యాల వల్ల జిల్లా అధికారులు స్పందించి గత నెల25 తేదీన అకారణంగా పాఠశాల విధుల నుండి సస్పెన్షన్ చేసిన జడ్పిహెచ్ఎస్ యాలాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు కాసింబిని సస్పెన్షన్ ఎత్తివేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయడం



హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోపల పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు సరైన రక్షణ కల్పించకుండా సమాజం లోని కొందరి రాజకీయ నాయకుల ఒత్తిడికి తలోగ్గి, క్షేత్రస్థాయిలో వచ్చే ఆరోపణలను నిజనిర్ధరణ చేయకుండా నిజాయితీగా పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం తగదని, రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ నిర్దేశించిన (ఎస్సీఈఆర్టీ) పాఠాలను చెప్పడము ఉపాధ్యాయులు చేసిన నేరమా? ప్రభుత్వం రూపొందించిన పాఠ్యాంశాలు తప్పా? అని ప్రశ్నించారు . పాఠశాలలోకి రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా కట్టని చేయవలసిన అవసరం జిల్లా అధికారులపై ఉందని, రాజకీయాలకు ఉపాధ్యాయులను బలి చేయకూడదని, రాజకీయాలు పిల్లల మెదడులోకి చెప్పించకుండా అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాలని అన్నారు. పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా తమ మధ్య ఉన్న విభేదాలను రాజకీయాలకు ఆపాదించకూడదని, మంచి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. కాసింబి ని తిరిగి విధుల్లోకి తీసుకున్నందుకు జిల్లా విద్యాధికారికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారికి ఆటో యూనియన్ జేపీసీ వినతి పత్రం



అక్షర విజేత ఖమ్మం:-

జులై 09 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా, ఆటో యూనియన్ జేపీసీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా ఆటోలో బంద్ చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాగ్దానం 12 వేల రూపాయలు ఇవ్వాలి, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 09 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి. అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి . ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, సీఐటీయూ(ఎయిరత్వఫ్) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్, యాసీన్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్, పేరబోయిన మోహన్ రావు, బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎస్ కే సత్తార్ , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు శ్రీను, నాయకులు లక్ష్మీనారాయణ, టి ఎన్ టి యు సి జిల్లా నాయకులు రవీందర్ పాల్గొన్నారు.


## మాతృభూమికి సేవ చేసే భారతీయ సైనికుల సంక్షేమ నిధికి విరాళం



**అక్షరవిజేత, రాయికల్:**

మాతృభూమి కొరకై అనుక్షణం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మన రక్షణ కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న మన భారతీయ సైనికులకు వందనాలు తెలియజేస్తున్నామని రామాజీపేట గల్ఫ్ వారధి సంఘం అన్నారు. రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన దుబాయ్ వారిది సంఘ సభ్యులు "భారతీయ సైనిక సంక్షేమ నిధికి " రామాజీపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెల్లి దుబాయ్ కూలి పనులు చేస్తూ ఒకపక్క కుటుంబానికి చేయూతని అందిస్తూ సామాజిక సేవకు తమ వంతు కృషి కృషి చేస్తున్నారు. చేయూతలో భాగంగానే ఇటీవల గ్రామానికి చెందిన పలువురు పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందజేశారు. శుక్రవారం రోజు వారధి సంఘ సభ్యులు కలిసి భారతీయ సైనిక సంక్షేమ నిధికి 20వేల రూ:లను పోగుచేసి బ్యాంకు డి.డి.ని రాయికల్ మండల తహసిల్దార్ శ్రీరాముల నాగార్జున కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట దుబాయ్ వారధి సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరినరేందర్, ఆకుల సత్యం, పల్లికొండరాజేందర్, పల్లికొండ రాజేష్, రాజు, కనికరపురాజేష్, గ్రామనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంప చెట్ల తొలగింపు



**అక్షర విజేత:మిడ్జిల్**

చేయూత స్వచ్ఛంద సంస్థ. అధ్యక్షుడు వెంకటేష్. మరియు సంస్థ సభ్యుల సహకారంతో,వాడ్యాల గేట్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో. చెరువు కట్ట ఇరువైపులా కంపచెట్లు వేపుగా పెరిగి వైద్య సిబ్బందికి. వైద్య%శీ% కోసం హాస్పిటల్ కి వెళ్లే ప్రజలకు అసౌకర్యం గా ఉండడంతో సంస్థ అధ్యక్షుడు వెంకటేష్. తో పాటు. సభ్యుల దృష్టికి రావడంతో మానవసేవే మాధవసేవ అనే నినాదంతో మనసు చలించి శుక్రవారం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంప చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాఘవేందర్ రెడ్డి. రాజేష్. బీమ్ రాజ్. విజయ్. లతోపాటు ప్రజలు ఉన్నారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు. అదేవిధంగా సభ్యులు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం పట్ల వైద్య సిబ్బంది. ప్రజలు. హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు





**అక్షర విజేత కమలాపూర్:**

కమలాపూర్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేక కార్యక్రమం చేయనైనది ఇట్టి కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొనిశెట్టి మునీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, విష్ణుదాసు, వంశీధర్ రావు, గూడెపు మొగలయ్య, మార్కెట్ డైరెక్టర్ చకిలం దయాకర్, నల్లాని సురేష్, తదితరులు పాల్గొని ఆర్థిక మంత్రిగా ముఖ్యమంత్రిగా గవర్నర్ గా కొనిజేటి రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడనైనది ఈ సందర్భంగా రోశయ్య జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపునైనది..

# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు





**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హెటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిల్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు.ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు.వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.

ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది.

ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మహనీయుల ఆశయ సాధనకై కృషి చేయాలి సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు



**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 123వ వర్ధంతి, పింగళి వెంకయ్య 62వ వర్ధంతి దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహానీయులు ఆశయ సాధన కోసం కృషి చేయాలని నేటి యువతరం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర పోరాటంలో మన్యంలో ఉన్నటువంటి తెల్లదొరలను తరిమికొట్టి ఉద్యమ నాయకుడనిస్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య భారత దేశ స్వాతంత్రం సిద్ధించిన అనంతరం జాతీయ జెండా రూప కల్పన కర్తగా పేరు పొందిన వ్యక్తి అన అదేవిధంగా దొడ్డి కొమరయ్య కమ్యూనిస్టు వాదిగా ప్రజల సమస్యలపై పోరాటం చేసి ఉద్యమించి భూ పోరాటాలలో ప్రజలలో వెన్నుదండుగా ఉండి ప్రజాసేవ అందించిన గొప్ప బహుజన నాయకుడుగా గుర్తింపు పొందిన నాయకుడుఅనివీరి ఆశయాల సాధన కోసం బహుజనులందరూ ఐక్యమై రాజ్యాధికార దిశగా ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను ఆర్మీ, అబ్దుల్ కలాం,లావుడియా భాష నాయక్, వీరయ్య అప్పం ,రెడ్డి కోటేశ్వరరావు , పత్లావత్ లక్ష్మణ్ నాయక్,చిత్రం ఏసూబ్, వస్కుల ఏసూబ్, లింగంపల్లి గోవిందు ,కానుగుల యాదయ్య , సుధాకర చారి , గండూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు సందస్సు



**అక్షర విజేత కమలాపూర్:**

కమలాపూర్ మండల కేంద్రంలోనిఎంజేపీటీబీసీడబ్ల్యూర్ బాయ్స్ స్కూల్ కమలాపూర్ విద్యార్థులకు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి చెడు వ్యసనాలకు బానిసలు అయితే వాటినుండి విముక్తి పొందడానికి టెలి మానస్ 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని సూచించారు.అలాగే విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, బీడీ సిగరెట్ మరియు మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, అలాగే వీటివల్ల జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు విద్యార్థులను ఉద్దేశించి మీయొక్క పాఠశాలలో ఎవరైనా విద్యార్థులు ఈ దురాలవాట్లకు అలవాటు పడితే మీ యొక్క కళాశాల ప్రిన్సిపాల్ కు తెలియజేసి వీటి నుండి విముక్తి పొందడానికి మేము కూడా తగిన సూచనలు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరికైనా ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉంటే బయపడకుండా మీకు నచ్చిన టీచర్ కి విషయం తెలియజేస్తే మీ సమస్య పరిష్కారం కోసం 14416 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించబడుతుంది అని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, హెచ్ ఈ ఓ రవీందర్ ,సోషల్ వర్కర్ నరేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షులుగా తేజావత్ మోతీరాంనాయక్**



**అక్షరవిజేత,గాంధారి**

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ఈనెల ఆఖరిలోపు మండలా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు కమిటీలు నిర్మించడం జరిగిందని కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా నూతన కమిటీని జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీసింగ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గాంధారి మండల అధ్యక్షులుగా తేజావత్ మోతీరాం,మండల ప్రధాన కార్యదర్శిగా బాధవత్ దశరథ్,మండల ఉపాధ్యక్షులుగా నేనావత్ శ్రీనివాస్,అంగోత్ ప్రకాష్,నేనావత్ గణేష్,జాయింట్ సెక్రెటరీగా దేవసోత్ రాందాస్,ధరావత్ దేవాల, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ధరవత్ జేత్రం,కోశాధికారిగా మాలోత్ సర్దార్,గౌరవ అధ్యక్షులుగా జరుపుల జగ్మాల్ ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని బలోపేతం చేసి బంజారాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. తమకు కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ నాయక్,సదర్ నాయక్,మోతిరం నాయక్, లాస్కర్ నాయక్,ఆనంద్ రావు,మోతిలాల్ నాయక్,మోహన్ నాయక్,రమేష్,ఓంకార్,హెమ్ సింగ్,గణేష్,దేవిసింగ్,ఆయా తాండల నాయక్,కార్బరిలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మున్సిపాలిటీ బిసి క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా దామర శ్యామ్సన్ ఎన్నిక...

**అక్షర విజేత దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని 12వార్డుకు చెందిన దామర శ్యామ్సన్మున్సిపాలిటీ బిసి క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సామజిక వేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దామర శ్యామ్సన్ మాట్లాడుతు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని వార్డులలో బిసి క్రిస్టియన్ విభాగం కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూబిసి ల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.



# పాలేరు టెన్నల్ పనుల్లో అవకతవకలు

- టెండర్ ప్రక్రియ లేకుండా పనులు ప్రారంభించడం ఏంటి.
- 15 కోట్ల ఖర్చుపై వివరాలు వెల్లడించాలి.
- యూ టీ పనులు ఆలస్యమైతే మళ్ళీ రైతులకు నష్టం.
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.
- పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్
- అండర్ టర్నల్ నిర్మాణ పనులు పరిశీలించిన బిజెపి నేతలు.





**అక్షర విజేత కూసుమంచి**

పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, టెండర్ ప్రక్రియకు విరుద్ధంగా కాంట్రాక్టులు అప్పగించారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా నాయకుల బృందం పాలేరు వద్ద జరుగుతున్న అండర్ టెన్నల్ పనులను పరిశీలించింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అకస్మాత్తుగా సంభవించిన భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుసంధానంగా ఉండే అండర్ టెన్నల్ కొట్టుకుపోయిన విషాద ఘటనను వారు గుర్తు చేశారు. కాలువ తెగిపోవడం వల్ల ఆయకట్టు రైతులు పంటలు నష్టపోయారని, సాగు నిష్ప్రయోజనమై రైతులు అప్పుల్లో మునిగిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనుభవం మరువకముందే ప్రభుత్వం తగిన గమనిక తీసుకోకుండా మరోసారి అదే తప్పిదాన్ని పునరావృతం చేస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెబుతూనే, దానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించకుండా మౌనాన్ని పాటిస్తోందని బీజేపీ విమర్శించింది.

కాంట్రాక్టు పద్ధతిలో పనులను అప్పగించడంలో అనేక అనుమానాస్పద అంశాలున్నాయని నేతలు తెలిపారు. పారదర్శకత లేకుండా టెండర్లను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పనులను అప్పగించడం న్యాయపరంగా కూడా తప్పుపట్టదగిన చర్య అని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని, వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిస్థితి రైతులకు మరోసారి చేదు అనుభవాన్ని మిగిల్చే అవకాశముందని హెచ్చరించారు. తక్షణమే పనులను వేగవంతం చేయకపోతే సాగర్ జలాలు ఆయకట్టుకు చేరక మళ్లీ పంటలు నష్టపోవడం అనివార్యమవుతుందన్న భావన రైతుల మధ్య వ్యాపిస్తోంది.

పనుల్లో నాణ్యత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నందున వాటిపై సాంకేతిక పరిశీలన జరిపించాలని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. నిర్మాణ ప్రక్రియలో జరుగుతున్న అన్ని ఖర్చుల వివరాలను ప్రభుత్వం తక్షణమే బహిరంగ పరచాలని కోరారు. లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన కార్యాచరణ చేపడతామంటూ బీజేపీ నేతలు స్పష్టంగా హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు, రైతుల హక్కులను కాపాడే పోరాటమని వారు స్పష్టం చేశారు.

ఈ అంశంపై ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ కార్యకర్తలు కలెక్టరేట్ స్థాయిలో నిరసనలు, మండల కేంద్రాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాలేరు అండర్ టెన్నల్ పనులు పూర్తవకపోతే, ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు సాగర్ జలాల చేరిక కష్టమవుతుందని బీజేపీ హెచ్చరించింది. రైతుల జీవనాధారమైన కాలువల పనులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం క్షమించలేని తప్పు అని బీజేపీ నాయకులు నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నున్నా రవికుమార్, ఇ వి రమేష్, మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, హట్యా నాయక్ , గుత్తా వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పుణ్యవతి పాగర్తి సుధాకర్, జాటోత్ మధు నాయక్, బజ్జూరి మల్లారెడ్డి, బెల్లం మురళి, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ , వీరన్న, రజిని రెడ్డి, మణి, మేకల నాగేందర్, జ్వాలా గౌడ్, రవీందర్, బద్దం వెంకటరెడ్డి, శేఖర్ తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో లాయర్లకు యూనిఫాం క్లాత్ కిట్ల పంపిణీ

**ఏకొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్**



**అక్షర విజేత ఖమ్మం:-**

బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిద్ధం చేసిన యూనిఫామ్ క్లాత్ కిట్లను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాయర్లకు శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, ఉద్యోగులకు ఎంపీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులు లక్కినేని సత్యనారాయణ, కోనా చంద్రశేఖర్ గుప్తా, ఖమ్మం బాధ్యులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## తాటి చెట్టు మీద నుంచి జారీపడి గీతా కార్మికుడు దుర్మరణం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తాటి చెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సమీపంలోని బొత్తల ఒంపులో కల్లు గిసేందుకు తాటి చెట్టి ఎక్కాడు ప్రమాదశాత్తూ నడుముకు ఉన్న మోకు జరడంతో గుండ్ల జంగయ్య గౌడ్ 52 సంవత్సరాలు చెట్టు పై నుంచి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. జంగయ్య గౌడ్ ను చికిత్స నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా జంగయ్య గౌడ్ మృతి చెందారు.

# తండ్రిని హత్యచేసిన కేసులో కొడుకు అరెస్ట్

భూమి వివాదం కారణంగా తండ్రిని హత్య చేసిన కొడుకు.
మోతే పోలీస్ స్టేషన్ నందు హత్య కేసు నమోదు.
నిందితుని అరెస్టు చేసిన మోతే పోలీసులు.
నరసింహ ఎస్పీ సూర్యపేట జిల్లా.
జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన
మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ఈనెల 2వ తేదిన మోతే మండలం నాగయ్యగూడెం గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న అనే 60 సంవత్సరాల వ్యక్తి విభులాపురం గ్రామ శివారులో మామిళ్ళగూడెం వెళ్లే రోడ్డు మార్గంలో తీవ్రమైన గాయాలతో రక్తపు గాయాలతో రోడ్డు పక్కన పడి ఉండగా సమాచారం పై మోతే పోలీసులు అక్కడికి చేరుకుని అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, చికిత్స పొందుతూ అదే రోజు మరణించాడనీ, దీనిపై మృతుడు వెంకన్న కూతురు స్వరూప ఇచ్చిన ఫిర్యాదు పై మోతే పోలీసులు హత్య నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినదని సూర్యాపేట ఎస్పీ తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగా ఈరోజు నమ్మదగిన సమాచారంపై ఉదయం 10 గంటల సమయంలో మామిళ్లగూడెం ఎక్స్ రోడ్డు వద్ద హత్యకు పాల్పడిన నిందితుడు నిమ్మరబోయిన గంగయ్య ను మోతే %బా×% యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగినది. నేరవిధానం : నాగయ్యగుడెం గ్రామ శివారులో మృతునికి ఉన్న 4.29 గుంటల భూమి సంబంధిత తగాదా విషయమై తండ్రి కుమారులకు మధ్య గత కొద్ది నెలలుగా వివాదం జరుగుతున్నదని ఇదే విషయమై 5 నెలల క్రితం పెద్ద మనుష్యులు సమక్ష్యంలో తీర్మానం ప్రకారం గా మాఅమ్మా, నాన్న లకు 1 ఎకరం భూమి, కుమారులకు చెరొక 1 ఎకరం భూమి మరియు మా కూతురుకు 29 గుంటల వ్యవసాయ భూమి వాటాలు వేసి ఒక అగ్రిమెంట్ కూడా వ్రాసినారు. ఇట్టి భూమి పట్టాలు చేయలేదు. తరువాత మృతుడు వెంకన్న తన వాటాకు వచ్చిన 1 ఎకరం భూమిని తనకు అప్పులు అయినాయి అమ్ముకున్నాడు. ఈ విషయాలై తండ్రిపై కోపంతో అతని పై పగ పెంచుకుని అతనిని ఎలాగైనా చంపాలని అని అందుకొరకు అదును చూస్తూ ఎప్పుడు ఒంటరిగా దొరికితే అప్పుడు అతనిని చంపాలని నిందితుడు బైక్ పైన ఎప్పుడు గొడ్డలి పెట్టుకొని తిరుగుచున్నాను. తేదీ: 02.07.2025 మధ్యాన్నం నింధితుడు నాబైక్ పైన మోతె కు వెళ్ళి తిరిగి మాఇంటికి వస్తు మోతె గ్రామశివారులో ఉన్న పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకొని వస్తుండగా అదే సమయంలో మృతుడు సూర్యాపేట నుండి తన టీవీఎస్ %వీశీజూవస చీశీ. యా 29-ఖీ%-4747 గల దానిపై నాగయ్య గూడెం కు వెళ్ళుచుండడం గమనించి గుర్తుపట్టకుండా నింధితుడు హెల్మెట్ ధరించి మోపెడ్ విభాలాపురం గ్రామ శివారులో వెంట తెచ్చుకున్న గొడ్డలితో దాడిచేశాడు, నింధితుడు అక్కడి నుండి పాయిపోవడం జరిగినది. ఇతనిని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుంది. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, మోతే ఎస్సై యాదవెందర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు. ఈ కేసులో బాగా పనిచేసిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ని, ఎస్సై యాదవేంధర్ రెడ్డి ని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని కేసు పర్యవేక్షణ చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి నీ జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు.

## జిల్లా స్వర్ణకారుల సమస్యల కొరకు పోరాడుతా



**అక్షర విజేత రాయికల్:**

జగిత్యాల జిల్లా స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కొరకైపోరాడుతానని జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ తాజా మాజీ ప్రధాన కార్యదర్శి మూగల మారుతి అన్నారు. జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘమునకు 13 జులై 2025న జరిగే జిల్లా స్వర్ణకారఅధ్యక్ష ఎన్నికకు రాయికల్ పట్టణ కేంద్రం నుండి మూగల మారుతి (స్వర్ణకార) శుక్రవారంరోజు తన నామినేషన్ పత్రాన్ని స్వర్ణకార జగిత్యాల జిల్లా జిల్లా ఎన్నికల కమిటీకి అందజేశారు. మారుతి నామినేషన్ కు మద్దతుగా రాయికల్ పట్టణ మరియు మండల స్వర్ణకారులు జగిత్యాల కేంద్రానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మూగల మారుతి మాట్లాడుతూ జిల్లా స్వర్ణకారులకు ఏదైనా సమస్య వస్తే ముందుండి పోరాడుతానని తెలిపారు. నామినేషన్ అందజేసే కార్యక్రమానికి రాయికల్ నుండి బయలుదేరిన మూగల సంజీవ చారి, చొప్పదండి నరసయ్య తోగిటి గోపి, సింహరాజు సత్యం, కల్వకోట విక్రమ్, శ్రీరాముల గంగాధర్, శ్రీరాముల శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్రీనివాస్, వట్టిమల శ్రీనివాస్, గన్నవరంఆనంద్, తుమ్మనపల్లి కృష్ణ, వట్టి మల్ల సుధాకర్, ప్రసాద్, కడార్ల లక్ష్మి నరసయ్య ఎగ్యారపు ఆంజనేయులు, బెజ్జంకి పవన్ ఇల్లందుల మురళి, కడార్ల విద్యాసాగర్, వ్యగ్యారపు రమేష్, రాయికల్ స్వర్ణకారులు పాల్గొన్నారు.

# అజాత శత్రువు,అపర చాణక్యుడు కొణిజేటి రోశయ్య

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అజాతశత్రువు ,అందరివాడని రాజకీయాలలో అపరచాణక్యుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మంత్రిగా పేరు సంపాదించారని సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఆర్యవైశ్య నాయకులు రోశయ్య జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాజకీయాలలో విలువలు పాటించిన నాయకుడని, ఆయన 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని అటువంటి ఘనత మరే నాయకునికి దక్కలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోశయ్య జయంతి ని అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేటలో జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, వీర మల్లు, బైరబోయిన శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట వెంకన్న, అంగిడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాపీచారిత్రక నిర్ణయం

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండబత్తిని రామ్మోహన్.**



**అక్షర విజేత బెల్లంపల్లి**

రుణమాఫీ చేయడం ఒక చారిత్మక నిర్ణయమని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. చేనేత కార్మికులకు రుణమాఫీ వల్ల ఎంతో మేలు కలుగుతుందన్నారు, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం 33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారూ, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఆ రుణమాఫీ చేనేత కార్మికులు అన్ని బ్యాంకులు, సహకార సంఘ బ్యాంకుల ద్వారా వ్యక్తిగతంగా, వస్త్రాల ఉత్పత్తి కార్యనిర్వాహణ ఇతరత్రా ఖర్చులకు తీసుకున్న రుణం అసలు వడ్డీ కలుపుకొని లక్ష లోపు రుణమాఫీ వర్తిస్తుందని తెలియ చేశారు, రుణమాఫీకి సంబంధించిన విధి విధానాలను త్వరితగతిన పూర్తిచేసి నేత కార్మికుల వ్యక్తిగత ఖాతాలలో రూపాయలు జమ చేయాలని కోరారు, ఆ రుణమాఫీతో చేనేత కార్మికుల కుటుంబాలకు మేలు కలుగుతుందన్నారు.

## బిచ్కుంద మున్సిపల్ అధికారికి సమ్మె నోటీస్ అందించిన మున్సిపల్ కార్మికులు




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ హయ్యూమ్ కు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికై, జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిచ్కుంద మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్నామని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సురేష్ గొండ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించి కనీస వేతనం 26వేలరూ.. ఇవ్వాలని, ప్రతి నెల ఐదవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూమయ్య, కార్యదర్శ రాజు, సాయిలు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలి..

### మున్సిపల్ అధికారి హయ్యూమ్



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో మున్సిపల్ అధికారి హయ్యూమ్, కాంగ్రెస్ నాయకులు హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యం రోజు రోజుకు అధికమై ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదని,ముప్పు నివారణకు బావితరాల శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. వృక్ష సంపద ఎక్కడ సమృద్ధిగా ఉంటే అక్కడ నాగరికత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కావున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాధర్, పట్టణ అధ్యక్షులు సాహెల్ సెట్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మంచి యోగేష్ సేట్, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, నౌషా నాయక్, సంజు పటేల్, సాయిని బస్వరాజ్, బానోత్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల టీచర్ ల సమస్యలు పరిష్కరించాలి

**గురుకుల టీచర్ లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి.**
**తపస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంతరావు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా తపస్ మంచాల మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలను సందర్శించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ,ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేసి, పిఆర్సిని అమలు చెయ్యాలి, గురుకుల టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, గురుకుల పాఠశాల సమయం ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభించాలని, గురుకుల టీచర్లకు మరియు మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి తపస్ సంఘం కట్టుబడి ఉందని, పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల కోసం తపస్ సంఘం ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధంగా ఉందని.. అందుకు ఉపాధ్యాయుల మద్దతు తపస్ సంఘానికి ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేయగా.. స్పందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘానికి సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, మంచాల మండల శాఖ అధ్యక్షులు రావుల శివ కుమార్, ప్రధాన కార్యదర్శి మాధవరం రవీందర్ రావు, మండల నాయకులు వెంకటేష్, బాలరాజ్, యాదగిరి, ఐలయ్య, నర్సింహా పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన కార్మిక సంఘాలు

అక్షర విజేత నేలకొండపల్లి



పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని,బలిచ్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని,కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ల పిలుపు మేరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారులు ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొనిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 8న అరగలోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులు,అసోసియేషన్లు పిలుపునిస్తున్నాయి. ఈ సమ్మెకు ప్రజలు, ప్రజాతంత్రవాదులు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా 2026 మే 20 దేశవ్యాప్త పార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం సన్నద్ధమవుతున్న సందర్భంలో ప్రహల్గామ ఉగ్రవాదులదారులు జరిగాయి. భారత్, పాకిస్తాన్ రెండు పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం,వైమానిక దాడులు వల్ల మే 30న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను 2025 జూలై 9 కి వాయిదా వేయాల్సి వచ్చింది. కానీ బీజేపీ నేతృత్వం లోని ఎన్డీఎ ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో కూడా అత్యంత దారుణంగా లేబర్ కోచ్ అమలును ముందుకు తీసుకెళ్ళింది. దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్మూ-కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్లను ఆ రాష్ట్రప్రభుత్వం దుర్మార్గం గా రద్దు చేసింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు వేస్తామని బహిరంగంగా ప్రకటించి అమలుకు పూనుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 గంటలు పని దినంగా మార్చింది. రాత్రి షిఫ్ట్ లో మహిళలు పనిచెయ్యాలని నిర్ణయించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో 4 లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేశారు. కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగిస్తున్నారు. కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ (మధ్యవర్తిత్వ శాఖ) విభాగంగా మారుస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను హరిస్తున్నారు. కార్మిక చట్టాలను సరళతరం చేయడం,కార్మిక సంఘాలు లేని భారత దేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసింది. రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. ఈ లేబర్ కోడ్లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల,కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తున్నది. యాజమాన్యాలు సర్వీస్ కండీషన్స్ మార్చాలనుకుంటే కార్మిక శాఖకు ముందస్తు నోటీస్ ద్వారా తెలియజేయాల్సిన అవసరంలేదు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలైతే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికు తొలగించవచ్చు. కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు కార్మికులకు ఆంక్షలు విధిస్తున్నది, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు, రిజిస్ట్రేషన్లను కఠినతరం చేస్తున్నది. కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తున్నది. సామాజిక భద్రతా కోడ్ అమలు ఉద్యోగులు పొందే ఈపిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది. ఒక సం ఆర్థిక పరిస్థితి కృష్ణా ఈపిఎఫ్ నుండి మినహాయింపు పొందేందుకు ప్రభుత్వానికి అధికారమిచ్చింది. అంటే ఈ అమలైతే భవిష్యత్లో ఈపిఎఫ్ సౌకర్యం తొలగించడమే. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే స్కీం వర్కర్స్ అంగన్వాడీ,ఆశా, మధ్యాహ్న భోజనం,లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చెల్ లేబర్ ప్రాజెక్ట్"లో పని చేస్తున్న టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపిఎస్, ఈఎస్ఐ ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం. యాజమాన్యాల,ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల

ప్రయోజనాల కోసమే ఈఎస్ఐను బలహీనపరుస్తున్నారు. వేతనాల కోడ్స్ కనీస వేతనం నిర్ణయించడానికి శాస్త్రీయ ప్రాతిపదిక లేదు. అడ్డాయిడ్ ఫార్ములాను తుంగలో తొక్కారు. సుప్రీం కోర్టు రాపాకోస్ %ఢ% బ్రెట్ కేసులో 1992లో ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకోలేదు. 7వ పే కమిషన్ సిఫారసు చేసిన ప్రతిపాదనలను బుట్టదాఖలు చేశారు. కనీస వేతనం రూ. 26,000/-లుగా నిర్ణయించాలనే డిమాండ్ను పట్టించుకోకపోగా, మోడీ ప్రభుత్నం నేషనల్ ఫ్లోర్ మినిమం వేజ్ను రోజుకు రూ.178/-లుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది. ఈ లేబర్ కోడలో కనీస వేతన నిర్ధారణ, బోనస్ ఫార్ములా,ఓవర్టేమ్ అలవెన్స్,ఇన్సెంటివ్ వంటివి నీరుగార్చబడ్డాయి. 13 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం,వర్కింగ్ కండీషన్స్ కోడ్ తెచ్చారు. ఇది కార్మికుల వృత్తి భద్రత మరియు పని పరిస్థితులు కల్పించేదిగా లేదు. యాజమాన్యాల ప్రయోజనాలకు తోడ్పడేదిగా ఈ కోడ్ ఉన్నది. ఇప్పుడున్న కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం 20 మందికి లోపు కార్మికులుంటే కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదు. కానీ ఈ కోడ్లో దాన్ని 50కి పెంచారు. 50 లోపు కార్మికులతో పనిచేసే కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకోవలసిన అవసరం లేదు. లైసెన్స్ లేని కాంట్రాక్టర్లు కార్మికుల హక్కులు,ప్రయోజనాలు అమలు చేసేలా చేయడం సాధ్యం కాదు. ఇప్పుడున్న చట్టప్రకారం వేతనాలు చెల్లించే బాధ్యత సంస్థ ప్రధాన యజమానిదే,ఈ కోడ్లో దీనిని నీరుగార్చారు. శాశ్వత స్వభావం కల్గిన పనులను రెగ్యులర్ కార్మికులతో చేయించాలి. కానీ ఈ కోడ్ ఈ నిబంధనను ఎత్తివేసింది. వలస కార్మికులకు రక్షణగా ఉన్న అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టానికి తూట్లు పొడిచే పద్ధతుల్లో ఈ కోడ్ ఉన్నది.

దశాబ్దాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉన్నది. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడ్తూ మతోన్మాద చర్యల ద్వారా కార్మికవర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘంటించేందుకు 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## గన్ షూటింగ్ 3వ ర్యాంకు సాధించిన మహమ్మద్ మునీర్ కు అభినందనల వెల్లువ.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గన్ షూటింగ్ లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన ఇబ్రహీంపట్నం వాసి మహమ్మద్ మునీర్ కు పెద్ద ఎత్తున మిత్ర బృందం అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ మునీర్ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ పోటీల్లో స్మాల్ బోర్ ఈవెంట్ లో బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆయనకి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మిత్ర బృందం, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, మంచాల సీఐ మధు మిత్రులు స్నేహితులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.ల

## ఖర్గే బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్షరవిజేత,నేలకొండపల్లి:

హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరుగుతున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభకు నేలకొండపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం సేవాదాళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,నంబూరి నరేష్,తీగ, రమణయ్య,యడవల్లి హుస్సేన్, సైదా తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే. నా బలగం.

**-కడవరకు కార్యకర్తలతో పాటే.**
**-ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖర్గే సమావేశానికి బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

తన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు ఆర్టీసీ బస్సు లో బయలుదేరారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే. వనపర్తి మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు. సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ. తన ప్రయాణాన్ని కొనసాగించారు

## భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో తిప్పారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

అక్షరవిజేత,గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని భవానీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మండలంలోని తిప్పారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు భవాని హాస్పిటల్ నిర్వాహకులు బాదావత్ పాలేందర్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రికి సొంత జిల్లాపై కపట ప్రేమ

**ముఖ్యమంత్రి వెంటనే జూరాల ప్రాజెక్టును సందర్శించాలి.**
**జూరాల గేట్ల విషయంలో ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదు**
**గేట్ల మరమ్మతుల వాస్తవాలను కప్పిపుచ్చుతున్న మంత్రులు,అధికారులు.**
**ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలి.**
**జాన్ వెస్లీ సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి**





**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా ఉమ్మడి జిల్లా రైతులకు వరప్రదాయిని గా నిలిచిన జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి పాలకులు చేసిన పాపలే కారణం అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు.

శుక్రవారం ఆయన జూరాల ప్రాజెక్టును సందర్శించి తెగిపోయిన క్రస్ట్ గేట్ల రోప్ లను పరిశీలించారు. అక్కడే ప్రాజెక్టు అధికారులతో విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ

ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 5 లక్షల ఎకరాలకు సాగు నీరును అందించే జూరాల ప్రాజెక్టు పై స్థానిక పాలకులు అనుసరించిన నిర్లక్ష్య విధానాల వల్లే ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి కారణాలని విమర్శించారు.

ప్రాజెక్టు నిర్వహణ క్రస్ట్ గేట్ల మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతోందని ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి లోపాలను సరి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు.

8 గేట్లు రోప్ లు తెగిపోయి ప్రమాదంలో ఉంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

వెంటనే ముఖ్యమంత్రి జూరాల ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

సొంత జిల్లా లో ఉండే ముఖ్యమైన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.

క్రస్ట్ గేట్ల రోప్ లను నాలుగు ఐదు సంవత్సరాల ఒకసారి మార్చాల్సి ఉన్నా ఎనిమిది పది సంవత్సరాలుగా మార్చడం లేదని కనీసం రోప్ లకు గ్రీసు వేయటంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చేశారని గేట్ల నిర్వహణ మరమ్మతుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతున్నట్టుగా రైతులు చెబుతున్నారని వాటిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.

ప్రాజెక్టు నిర్వహణ విషయంలో ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టుకే ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

వాహనాల రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం మంచి పరిణామం అని కానీ కేవలం కాగితాల వరకే పరిమితం కాకుండా వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

జూరాల ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు కు ప్రమాదం తప్పదని హెచ్చరించారు.

మొట్టమొదటి ప్రాజెక్టు ఐన జూరాలలో వరదల సమయంలో గేట్లను తెరవడం తగ్గుముఖం పట్టాక మూసివేయడానికి ఉపయోగించే గ్యాంటి క్రేన్ కేవలం ఒక్కటే ఉండటం వల్ల భారీ వరద వస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నిచారు. క్రెన్ ట్రాక్ సరిగా లేక తరచూ మరమ్మతులకు లోను అవుతున్నాయని,స్పిల్ వే వద్ద మెయింటినెన్స్ పనుల పట్ల అనుసరించిన బాధ్యత రహిత్యం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు .వర్షాకాలం ప్రారంభంలో రోప్ లను సరిచూసుకోకపోవడం గ్రీసింగ్ చేయడం పరీక్షించడం అవసరమైతే మార్చడం వంటి పనులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

ముఖ్యమంత్రి వెంటనే ప్రాజెక్టును సందర్శించాలని,

జూరాల ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని,

గేట్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రాజెక్టుపై కార్యకర్తలతో కలిసి నినాదాలు చేస్తూ జాన్ వెస్లీ నిరసన తెలిపారు. ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిలభారత ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు అని ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల ఎకరాల సాగు భూమికి నీరు అందించే ఇంతటి ప్రాజెక్టుకు గత బడ్జెట్లో 17 కోట్లు కేటాయించారని కానీ ఒక్క పైసా ఖర్చు చేయలేదని మళ్లీ ఈసారి కూడా 17 కోట్లే కేటాయించారని ఖర్చు చేయడంలో ప్రభుత్వాలు తాత్సారం చేయకూడదని అన్నారు.

ప్రాజెక్టులపై ఎక్కడా వాహనాల రాకపోకలు ఉండకూడదని కానీ జూరాల ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయని దానివల్ల ప్రాజెక్టు భద్రతకు మరింత ముప్పు ఉంటుందని అన్నారు. వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ బ్రిడ్జి నిర్మాణం కోసం 122 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని కానీ గతంలో కూడా ఇటువంటి అనేక జీవోలు విడుదల చేసి మధ్యలో ఆగిపోయాయని, ప్రభుత్వము తక్షణమే బ్రిడ్జికి టెండర్లు వేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ" పాలమూరు జిల్లా ఇప్పటికి వెనుకబడి ఉందని ఈ జిల్లా నుండి కూలీలు ఇప్పటికీ వలసలు వెళ్తున్నారని పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి కావాలంటే ప్రభుత్వం తక్షణమే 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీరామ్ నాయక్ గద్వాల, వనపర్తి జిల్లాల కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, పుట్ట ఆంజనేయులు సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జబ్బార్, ఏ లక్ష్మి, ఎం. రాజు

, బాల్ రెడ్డి, %+ూ% గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .ఎన్. రమేష్, ఎస్. రాజు,మహబూబ్ పాషా, వెంకట్ రాములు, బి వెంకటేష్, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి మహమూద్, సిపిఎం నాయకులు బొబ్బిలి నిక్సన్, ఉమా మహేష్ కురుమూర్తి గద్వాల, వనపర్తి

జిల్లాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ పీఏసీ సమావేశానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

: గాంధీ భవన్ లో శుక్రవారం నిర్వహించిన పీఏసీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ హాజరు కాగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీఏసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల మరియు కళాశాల విద్యార్థినిలు ఎ.హర్షిత(లాంగ్ జంప్అండర్ 14),జి హారిక (లాంగ్ జంప్ అండర్ 12) ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మధులిక తెలిపారు.ప్రిన్సిపాల్ మానస మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలను అభినందించారు.

# మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్,మెడికల్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించా

**వంద రోజుల ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆధ్వర్యంలో**



**అక్షర విజేత బెల్లంపల్లి**

బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఉచిత డాక్టర్ సేవా కార్యక్రమం ఈసందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతు డిఎంహెచ్ఓ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన,ఉచిత వైద్య శిభిరం లో మున్సిపల్ పారిశుద్య కార్మికులు, స్వయం సహాయక సంఘ మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ , సాధారణ జబ్బులపై వైద్య పరీక్షలు, ఎన్జీవో సంస్థ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేశ్,మెడికల్ఆఫీసర్స్, డాక్టర్లుసుచరిత,సహన,సౌజన్య,శిరీష, రామక్రిష్ణ, ఆఫీస్ సిబ్బంది మేనేజర్ మజర్ ,డిఈ సాయి కిరణ్, సునిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, మెప్మా సిబ్బంది టీఎంసీ దుర్గయ్య, సి,ఈ,ఓ కిషోర్, రుక్సనా, ఆర్పీ అరుణ, ఆర్పీ లు ఎ, ఎన్ ఎం లు రూబీయా, విమల, మెడికల్ సిబ్బంది సంతోష్, రుక్మిణి, శ్రీనివాస్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని విక్రయిస్తున్న ఆరుగురు నిందితులని అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు

**- వీరి వద్ద నుండి సుమారు**
**రూ.3లక్షల విలువ గల 11.780 ల గంజాయి,**
**6- సెల్ ఫోన్ లుమరియు 1 -స్కూటి స్వాధీనం**
**- ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు.**
**- డ్రగ్స్ రవాణా, వినియోగం, అమ్మకం నేరం.**
**- కఠిన శిక్షలు తప్పవు.**
**- జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం నుండి సృష్టమైన ఆదేశాలు ఉన్నాయని, మన సమాజం నుండి డ్రగ్స్ ను డ్రగ్స్ రైతు సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దీనికోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని ఎస్పీ నర్సింహ అన్నారు. గంజాయి రవాణా వినియోగము అమ్మకం లాంటి కేసుల్లో ఉన్న వారి అందరికీ కౌన్సిలింగ్ లు ఇస్తున్నామనీ, యువత దీని నుండి అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా అలవాటు చేయాలని ప్రయత్నిస్తే అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందజేయాలి అని ఎస్పి కోరారు.

తేదీ: 03.07.2025 రోజు న సాయంత్రము 04:30 గం. లకు , సూర్యపేట పట్టణములోని నల్లచెరు గుట్ట పై ఆరుగురు వ్యక్తులు గంజాయి తో ఉన్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా సిసిఎస్ పోలీసులు, సూర్యపేట పట్టణ సిఐ వెంకటయ్య బృందం యస్.ఐ ఎం. ఏడుకొండలు వారి సిబ్బంది తో యుక్తముగా నల్లచెరు గుట్ట వద్దకు వెళ్ళగా అక్కడ (6) మంది వ్యక్తులు ఒక స్కూటి తో నల్లచెరు గుట్ట వద్ద గంజాయి తో కూర్చొని ఉండగా, యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేయడం జరిగిందన్నారు.వారు తమ పేర్లు 1. పిట్టల నాగరాజు 2. అంగోతు వంశీ, 3. రెడ్డి పల్లి మధుసూదన్, 4. కూతురు ఆకాశ్,5. శూర శ్రవణ్ కుమార్, 6. గుండారపు శివ, అని తెలిపి, ఇందులో పిట్టల నాగరాజు, అది వంశీ లు ఆంధ్రప్రదేష్ రాష్ట్రములోని విశాఖపట్నము దగ్గరగల అరకు ప్రాంతములో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొని తీసుకొని వచ్చి అట్టి గంజాయిని చిన్న చిన్నపొట్లాలు చేసి ఐదు నుండి పది గ్రాముల ఒకొక్క పొట్లంమును 500 రూపాయలకు అమ్మి డబ్బులు సంపాదిస్తునారనీ విచారణలో చెప్పారన్నారు. వీరితో సంబంధం ఉన్న మరో నలుగురు పరారీలో ఉన్నారనీ, వారిని పట్టుకోవడానికి పోలీస్ టీమ్స్ పనిచేస్తున్నాయనీ, నిందితులు అందరూ ఒకొక్కలు 3000 రూపాయలు వేసుకొని 30,000 రూపాయలతో తేదీ: 30-06-2025 రోజు నాగరాజు, ఆది వంశీ, సూర్యపేట నుండి బస్ లో ఖమ్మంకు వెళ్ళి ఖమ్మం నుండి రైలులో ఆంధ్రప్రదేష్ రాష్ట్రములోని విశాఖపట్నము వెళ్ళి విశాఖపట్నము దగ్గర గల అరకు ప్రాంతము వెళ్ళి 12 కేజీల గంజాయిని ఒక్క కేజీ 2000 రూపాయల చొప్పున కొనుక్కొని, 12 కేజీల గంజాయిని 24,000 రూపాయల గుర్తుతెలియని వారి వద్ద కొని తీసుకొని తేదీ 03.07.2025 రోజు ఉదయం సమయమున సూర్యాపేటకు వచ్చి అట్టి గంజాయిని సూర్యాపేట పట్టణములో నాగరాజు ఇంటిలో ఏవరికి కనిపించకుంట దాఛీపెట్టి. అట్టి గంజాయిని అంధరికీ పంచుటకు నల్లచెరువు గుట్ట వద్దకు రమ్మనగ అంధరు తేదీ:- 03.07.2025 సాయంత్రము 04:30 గంటల సమయములో నాగరాజు నల్లచెర్వు గుట్ట వద్దకు అరకు నుండి తీసుకు వచ్చిన గంజాయిని తీసుకొని వచ్చుటకు ముందుగానే అంగోతు వంశీ వద్ద అతని టీవీఎస్ స్కూటీ తీసుకొని అట్టి గంజాయిని బైక్ పై నాగరాజు ఇంటిలో నుండి తీసుకొని నల్లచెర్వు గుట్ట వద్దకు రాగా, ఆది వంశీ తనకు పని ఉంది అని అతని బాగమును నాగరాజు తీసుకోనినాడు, విశ్వనాదుల సాయి కుమార్ తనకు పని ఉంది అని అతని యొక్క బాగమును అంగోతు వంశి తీసుకోనినాడు, దోసపాటి వంశీ తనకు పని ఉంది అని అతని బాగమును రెడ్డిపల్లి మధుసూదన్ ను తీసుకోమనినాడు, సరగండ్ల శివ కార్తీక్ తనకు పని ఉంది అని అతని యొక్క బాగమును కూతురు ఆకాశ్ తీసుకోనినాడన్నారు. అంధరు నల్లచెర్వు గుట్ట పై కలిసి అట్టి గంజాయిని పంచుకోనుటకు బ్యాగ్ లో నుండి గంజాయిని తీసి బయట పెట్టగా అదే సమయములో పోలీసువారు ఇట్టి స్థలమున వద్ధకు వెళ్ళి గంజాయి తో పాటు మా ఆరుగురుని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది అన్నారు.

ఈ సమావేశం నందు ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై లు ఏడుకొండలు, మహేంద్ర నాథ్, హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది, పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు. ఇట్టి గంజాయి సీజ్ చేయడంలో నిందితులను అరెస్ట్ చేయడంతో భాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు శ్రీనివాస్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హెూమ్ గార్డ్ మంజుల, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రమేశ్, సూర్యపేట పట్టణ సిఐ ఎ. వెంకటయ్య ఎస్సై లు ఎం. ఏడుకొండలు, ఐ. మహేంద్రనాథ్, వారి సిబ్బంది, నవీన్, రవి కిరణ్, రవి, ఈశ్వర్ సింగ్ , సురేష్, రైటర్ వీరయ్య, లక్ష్మినారాయణ, బజార్ లను ఎస్పీ అభినందించారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి

**అక్షర విజేత యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలో మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి ని యాదగిరిగుట్ట మాజీ ఎంపిపి చీర శ్రీశైలం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు యాదగిరిగుట్ట మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటీసిలు జెడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

## రోకలితో కొడుకును చంపిన కన్న తండ్రి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

శంకరంపేట మండలం కమలాపురంలో గురువారం జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసును పెద్ద శంకరంపేట పోలీసులు 24 గంటల్లో చేదించారు.. సిఐ రేణుక రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తోట సుధాకర్ ( 43) బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంట్లో ఉన్న తండ్రి తోట నర్సింహులు (68) తో వరి అమ్మగా వచ్చిన లక్ష రూపాయలలో 70 వేల రూపాయలు ఇంటి ఖర్చుల కు పోగా మిగిలిన 30 వేల రూపాయల కోసం ఘర్షణకు దిగి తండ్రిని చంపేస్తానం టూ డబ్బు ఇవ్వకుంటే ఉదయంలోపు చంపేస్తానని బెదిరించడంతో అప్పటికే తన భార్య మోకా లు నొప్పులు అని హైదరాబాదుకు వెళ్లడంతో ప్రాణ భయంతో నిద్రిస్తున్న కొడుకు పై తండ్రి నర్సింలు (68 )రోకలి బండ తో భాధి హతమార్చారు.. మృతుడి సుధాకర్ భార్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వీళ్ళిద్దరికీ 13 ఏళ్ల మానసిక వైక ల్యం గల కుమారుడు మూడు సంవత్సరాల కూతురు ఉన్నారు.. పోలీసులు తనదైన శైలిలో విచారణ చేపట్టే గా తండ్రి నర్సింలు తానే హత్య చేసినట్టు విచారణలో వెల్లడించాడని నిందిత ుడుని జ్యుడీషియల్ కస్టడీ కి పంపనున్నట్లు సిఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి లు తెలిపారు..

## విజేత ఎఫెక్ట్.

**విజేత కథనానికి స్పందించి చెట్ల కొమ్మలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు.**

**“ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ప్రయాణికులకు ఇబ్బందులు” అనే విజేత వార్తకు స్పందన.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ప్రయాణికులకు ఇబ్బందులు” అనే విజేత వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి చెరువు కట్టపై రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం మొదలుపెట్టారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని చెరువు కట్టకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది అని బిజెపి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ అధ్యక్షతన గురువారం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వార్తను విజేత పత్రికలో ప్రచురించడం వల్ల వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు శుక్రవారం చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిజెపి నాయకులు విజేత పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




అక్షర విజేత, గణపురం:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను గోడ పత్రికలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సోతుకు ప్రవీణ్ కుమార్,క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 ,14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతు న్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు,కార్మికులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బెల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజన్ పెల్లి శంకర్,దొగ్గేలా సుధాకర్, గనగళ్ళ జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి అజ్మద్,సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ

**ఫీట్స్ తో రోడ్డుపై పడిపోయిన వృద్ధురాలిని కాపాడిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ ఒక్కసారిగా పీట్స్ వచ్చి రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్ ఏఎస్ఐ ఆమెను కాపాడాడు. శుక్రవారం మధ్యాహ్నం కోర్టు సర్కిల్ ఒక వృద్ధురాలు ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆమెను గమనించి స్థానికుల సహాయంతో సపరియాలు చేసి వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించి ఆమెకు ప్రాణదానం చేశాడు. వృద్ధురాలిని ప్రాణాలతో కాపాడిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని స్థానికులు, పోలీస్ అధికారులు అభినందించారు.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి.**

**-గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు**

**-మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్.**





అక్షర విజేత ఖమ్మం:-

మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాన్నారు.

జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.

వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు తో ప్రయోజనాలు ఎన్నెన్నో.

**పొన్కల్ ఉన్నత పాఠశాలలో గోరింటాకు సంబరాలు!**



అక్షరవిజేత మామడ:

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు మహిళలు గోరింటాకు పెట్టుకోవటానికి ఆసక్తి చూపిస్తారు. ఎర్రగా పండిన చేతులను చూసుకుని ఆడపిల్లలు తెగ మురిసిపోతారు. అయితే ఈ గోరింటాకు కేవలం అందం కోసమే అని అనుకుంటారు చాలా మంది. కానీ, గోరింటాకు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వివరిస్తూఆషాఢ మాసం ప్రారంభ సందర్భంగా పొన్కల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు, ఉపాధ్యాయినులు సహజ గోరింటాకులతో చేతి వేళ్ళను అలంకరించారు ఔషధ గుణాలు కల్గిన గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలపు సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు అని ఉపాధ్యాయిలు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్ ,ఉపాధ్యాయ్యులు, ఉపాధ్యాయినిలు విద్యార్థులు పాల్గొన్నారు

## ఐలాపూర్, మాక్లూర్ జూనియర్ కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శు క్రవారం ఐలాపూర్, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లు చిన్నయ్య, గంగారామ్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలోజిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగుగా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల అనంతరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మరింతగా పెంచేందుకుగాను అధ్యాపకులు బాధ్యతగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థిని కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారినీ ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు. కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లతో పాటు సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమాచార ( ఆర్ టి ఐ )కమిషనర్ అయోధ్య రెడ్డికి జర్నలిస్టుల అభినందనలు

**ఘనంగా సత్కరించిన టియుడబ్ల్యూ జెబి( టి యు డబ్ల్యూ జె ) హెచ్ .143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ యూనియన్ ప్రతినిధులు**



అక్షర విజేత, కాప్రా:

, మేడ్చల్ జిల్లా కాప్రా మండలం తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్ గా నియమితులైన యాదాద్రి జిల్లా వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ( టి యు డబ్ల్యూ జె ) హెచ్ 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు జర్నలిస్టులుశుభాకాంక్షలుతెలియజేశారు.శుక్రవారం జి హెచ్ ఎం సి కాప్రా లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగాకలిసిపూలమొక్కఅందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుల బృందం అయోధ్య రెడ్డితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా గతంలో ఉప్పల్ మేడిపల్లి మండలాలకు సంబంధించిన జర్నలిస్టులకు కాచవాని సింగారంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఈ విషయంలో జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూడాలంటూ అయోధ్య రెడ్డిని జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కోరారు. . ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల గ్రామంలో సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి గత మూడు దశాబ్దాలు గా ఉత్తమ జర్నలిస్టుగా రాణించడమే కాకుండా,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఆర్వో గా ప్రభుత్వానికి మీడియా వారధిగా అత్యుత్తమ సేవలు అందించి ఎంతో ప్రశంసలు పొంది తెలంగాణ రాష్ట్ర ( ఆర్ టి ఐ )సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జెబి హెచ్ .143 మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాల్ రాజుగౌడ్ , మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విల్సన్, గడ్డమీది గిరి గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్, యూనియన్ ప్రతినిధులు నరేష్, శ్రీనివాస్, కృష్ణ, కుమార్, కృష్ణ యాదవ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిసాల సోమయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి,ఆర్ నవీన్, జీఎం కిషోర్, రఘు, షామిర్ పేట్ ప్రెస్ క్లబ్ నాయకులు పాషికంటి హరిబాబు నేత, రాము, ఎండి మజీద్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com